క్లుప్తంగా

రేపు వైకుంఠ ఏకాదశి

గీసుకొండ : మండలంలోని కొమ్మాల లక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని భక్తులు ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకోవాలని ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు, వంశపారంపర్య ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

10న వైద్యశిబిరం

ఖానాపురం: మండల కేంద్రంలోని గుడ్‌న్యూస్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పాస్టర్ మిల్టన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించడం జరుగుతుందని, శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, టుడీ ఎకో వంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజ్‌కుమార్‌కు పురస్కారం



దుగ్గొండి : మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎంగా పనిచేస్తున్న గుజ్జుల రాజ్‌కుమార్‌ను రాష్ట్ర యువజన మహోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతికశాఖ ముఖ్య కార్యదర్శి స్మితాసబర్వాల్ బుధవారం ఘనంగా సన్మానించారు. 25 ఏళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో పర్యటించి జాతీయ పురస్కారాన్ని రాజ్‌కుమార్ అందుకున్నాడు.

ఘనంగా ఉర్సు

నర్సంపేట : పట్టణంలోని మల్లంపల్లి రోడ్డు దర్గా ప్రాంగణంలో హజ్రత్ సయ్యద్ ఖాజా గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గంధం ఊరేగింపు, అనంతరం ఫాతిహా నిర్వహించి అన్నదానం, బయాన్, ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉర్సు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఖలీల్, ఉపాధ్యక్షుడు షేక్ రషీద్, కోశాధికారి అహ్మద్, హఫీజ్, జలీల్, మౌలానా, షహీద్‌రజా, సోను, తాజ్, యాకుబ్, జమీల్, హాజీపాషా, బుడెన్‌సాహెబ్, అంకుష్, అన్వర్, అఖిల్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

నల్లబెల్లి: తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆధార్ సేవా కేంద్రాన్ని తహసీల్దార్ కృష్ణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రంలో ప్రత్యేక రుసుము చెల్లిస్తే ఆధార్‌కార్డు, బయోమెట్రిక్ అప్‌డేషన్ చేస్తారని తెలిపారు.

చికిత్స పొందుతున్న ఆటోడ్రైవర్ మృతి

సంగెం: చికిత్స పొందుతున్న ఆటోడ్రైవర్ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ గొడుగు రమేశ్ (48)కు భార్య మంజుల, ఇద్దరు కుమారులు శివరాజ్, నాగరాజు, కూతురు నాగేశ్వరి ఉన్నారు. ఈ నెల 5న సాయంత్రం చేపలను తీసుకుని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తన అత్తగారు కీసరి శాంతమ్మ ఇంటికి వచ్చి తిరిగి గ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గమధ్యలో ఎలోని మాన్యాల వద్దకు రాగానే ఎడమ వైపు నుంచి గాంధీనగర్ గ్రామానికి చెందిన వాసం నాగేశ్ మొరం ట్రాక్టర్ అతి వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రమేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎంజీఎంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు శివరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

పీహెచ్‌సీ తనిఖీ



పర్వతగిరి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాశ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, వ్యాక్సిన్ స్టోరేజ్‌లను పరిశీలించారు. రోళ్లకల్, పర్వతగిరి సబ్ సెంటర్లలో తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలని కోరారు. వ్యాక్సిన్ మేనేజర్ రవీందర్, హెచ్‌ఈఓ విద్యాసాగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్‌రాజ్, డాక్టర్ మౌనిక, ఫార్మసిస్ట్ రాజేందర్, ఆరోగ్య పర్యవేక్షకురాలు వసంత, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు నెలలుగా జీతాల్లేవ్..

- ఇబ్బందులు పడుతున్న బ్లడ్‌బ్యాంకు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



నర్సంపేటలోని బ్లడ్ బ్యాంకు

నర్సంపేట రూరల్: నర్సంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని బ్లడ్ బ్యాంకులో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి జీతాలు అందడం లేదు. దీంతో వారు ఐదు నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇందులో రక్తనిధి వైద్యాధికారి భార్గవ్, స్టాఫ్‌నర్సు ఎం.హిమబింధు, ల్యాబ్ టెక్నీషియన్లు ఎన్.శ్రీనివాస్, బి.సంజీవ, బి.బుచ్చిరాజు, ఆర్. రాజేశ్వరీబాయి, కంప్యూటర్ ఆపరేటర్ ఎం.దీపక్, డ్రైవర్ ఎస్.రమేశ్, అటెండర్ ఆకుల శంకర్ విధులు నిర్వరిస్తున్నారు. 2019 నుంచి వీరిని రెన్యువల్ చేస్తూ నెలనెలా వేతనాలు అందించారు. నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పత్రి డీఎంఈ పరిధిలోకి వెళ్లింది. దీంతో ఐదు నెలలుగా వీరిని తెలంగాణ వైద్యవిధాన పరిషత్ (టీవీవీపీ) రెన్యువల్ చేయలేదు. డీఎంఈకి అప్పగించ లేదు. రెన్యువల్ చేయాలని టీవీవీపీ అధికారులను అడిగితే డీఎంఈ కంట్రోల్‌కు వెళ్లింది.. వారే రెన్యువల్ చేస్తారని చెబుతున్నారు. డీఎంఈ అధికారులను అడిగితే మా పరిధిలోకి ఇంకా రాలేదు.. మీరు టీవీవీపీ అధికారులను అడగాలని చెబుతున్నారు. ఈక్రమంలో ఏంచేయాలో వారు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రెన్యువల్ చేసి, వేతనాలు ఇప్పించాలని బ్లడ్‌బ్యాంకులో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కోరుతున్నారు.

ఎన్‌హెచ్‌ఎంలోనే కొనసాగించాలి



కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు నేషనల్ హెల్త్ స్కీం ఆధ్వర్యంలో బ్లడ్‌బ్యాంకు మంజూరు చేశారు. అయితే ఇటీవల సీహెచ్‌సీ మెడికల్ కళాశాల కంట్రోల్‌కు వెళ్లింది. బ్లడ్‌బ్యాంక్‌లో పనిచేస్తున్న సిబ్బంది రెన్యువల్స్ ఆగిపోయాయి. దీంతో కుటుంబాలు వెళ్లదీయడం కష్టంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించి రెన్యువల్ చేసి జీతాలు అందించాలి.

– నాంపల్లి శ్రీనివాస్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, నర్సంపేట

మాకు అప్పగించలేదు



నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో బ్లడ్‌బ్యాంకు ఉన్నది వాస్తవమే. కానీ ఆ బ్లడ్ బ్యాంకును వైద్య కళాశాలకు ఇంకా అప్పగించలేదు. అప్పగిస్తే సిబ్బందిని త్వరగా రెన్యువల్ చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు నివేదించేవారం. టీవీవీపీ అధికారులు జోక్యం చేసుకుని ఉన్నతాధికారులకు నివేదించాలి.

– మోహన్‌దాస్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, నర్సంపేట

డీఎంఈఓ కంట్రోల్‌కు వెళ్లింది

నర్సంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేస్తూ జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలకు అనుసంధానం చేశారు. ఇందులో భాగంగా దశల వారీగా ఆస్పత్రి వారి కంట్రోల్ వెళ్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఉన్న బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది రెన్యువల్‌ను ప్రభుత్వమే ఆపింది. ప్రభుత్వం డీఎంఈఓకి అప్పగించి రెన్యువల్ చేయాల్సి ఉంది.

– నర్సింహస్వామి, సూపరింటెండెంట్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సంపేట

నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్య తీసుకోవాలి

- ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాగసుధ



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎంసీపీఐ (యూ) నాయకులు

నర్సంపేట : ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా ఆస్పత్రులను నిర్వహిస్తూ ప్రజలను దోచుకుంటున్న వైద్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంసీపీఐ (యూ) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీ ఓ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి రోగులకు ఓపీ, టెస్టులు, ఐపీ, ఆపరేషన్ అంటూ వేలాది రూపాయలను మానవత్వం ప్రదర్శించకుండా దోచుకుంటున్నారని, అవసరం లేకున్నా అధిక కమీషన్ వచ్చే మందులను రాస్తున్నారని ఆ రోపించారు. రోజు రోజుకు మెడికల్ డ్రగ్ మాఫియా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు వైద్యాన్ని అందించి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి.మాషుక్, నాయకులు బెజ్జంకి అచల, గణిపాక బిందు, గడ్డం నిర్మల, జన్ను నీల, తిరుపల్లి లక్ష్మి, పల్లెపు ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారు



నెక్కొండ : చదువుతో పాటు ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారని అలంకానిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అర్చన అన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని పెద్దకొర్పోలు కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు కార్యక్రమంలో ఎస్ఓ సునీత, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ రమాదేవి, పాల్గొన్నారు.

పసుపు పంట పరిశీలన



దుగ్గొండి : మండలంలోని గోపాలపురం గ్రా మంలో పసుపు పంటలను డివిజన్ ఉద్యానశాఖ అధికారి జ్యోతి బుధవారం పరిశీలించారు. పసుపు పంటలో చీడపీడలను పరిశీలించి అన్నదాతలకు తగు సూచనలు ఇచ్చారు. గ్రామానికి చెందిన లోనె శ్రీనివాస్, చెరుకుపల్లి రవీందర్‌రెడ్డిలు సేలం రకం పసుపు పంట సాగు చేయగా ఆ పంటను పరిశీలించారు. పసుపు పాదులను తీసి దుంపల సైజును గమనించారు. మంచి దిగుబడి వచ్చేలా సాగు చేసిన రైతులను అభినందించారు.

పుట్టిన దూడకు జున్నుపాలు తాగించాలి

- భాంజీపేట పశువైద్యాధికారి వింధ్య



రైతులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి వింధ్య

నర్సంపేట రూరల్ : పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించాలని, దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని భాంజీపేట పశువైద్యాధికారి వింధ్య అన్నారు. మండలంలోని భాంజీపేట పశువైద్యశాల, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం కమ్మపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దూడ పట్టిన 24 గంటల్లోపే టీటీ ఇంజక్షన్ వేయించాలన్నారు. దీంతో ధనుర్వాతం రాకుండా నివారించవచ్చన్నారు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలన్నారు. ఆవులు ఎదకు ఉదయం వస్తే సాయంత్రం లోగా కృత్రిమ గర్భధారణ చేయించాలన్నారు. అలాగే గేదెలకు ఉదయం ఎదకు వస్తే మరుసటి రోజు ఉదయం లోగా కృత్రిమ గర్భధారణ చేయించాలన్నారు. ఈ శిబిరంలో 46 పశువులను రైతులు తీసుకొచ్చారు. 21 ఎదకు రాని, 16 దూడలకు నట్టల నివారణ మందులు, 5 గర్భకోశ వ్యాధులు, 15 పశువులకు సాధారణ చికిత్సలు నిర్వహించి నట్లు వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల్నె మహేష్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎండీ జహంగీర్, వీఏ మనూజ, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి



దుగ్గొండి: విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని లయన్స్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరహరి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాచినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు ఫౌండ్ ఫిల్లర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ హరికిషన్‌రెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు బుధవారం ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకుని విద్యార్థులు ఇష్టంగా చదివి 100 శాతం ఫలితాలు సాధించాలన్నారు.

పేదరికం చదువుకు అడ్డు కాకూడదు



విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న దామోదర్, మాజీ ఎంపీపీ సౌజన్య

గీసుకొండ : పేదరికం చదువుకు అడ్డు కాకూడదని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ అన్నారు. బుధవారం మండలంలోని ఎలుకుర్తిహవేలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవాభివృద్ధికి విద్య చాలా ముఖ్యమని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులందరూ బడికి వచ్చేలా వారిని ప్రోత్సహించాలన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 2 వేల మంది విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహస్తున్నామని వివరించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన స్కూల్ బ్యాగులు, పుస్తకాలను అందించారు. మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, హెచ్‌ఎం బి. సతీశ్‌చంద్రం, ఉపాధ్యాయులు, సర్వోదయ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

'యంగ్ లీడర్స్'కు శ్రీకాంత్ ఎంపిక

వర్ధన్నపేట: వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ యంగ్ లీడర్స్ సమావేశానికి ఎంపికయ్యారు. ఈ నెల 10 నుంచి 12 వరకు ఢిల్లీలో నిర్వహించే వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ సమావేశానికి రావాలని తెలంగాణ యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు బుధవారం ఆహ్వానపత్రాన్ని అందజేశారు.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఓపీ ధరలు తగ్గించాలి



డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట: పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రుల ఓపీ ధరలను తగ్గించాలని ఏబీవీపీఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్, స్వేరో మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా వైద్యశాఖ అధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేటలో అనారోగ్యానికి గురైన పేషెంట్ ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే యాజమాన్యాలు ఓపీ సుమారు రూ.400లు తీసుకోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో ఎలాంటి అనుమతి లేకుండా డయాగ్నోస్టిక్స్ టెస్టులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

నర్సంపేట రూరల్ : ఆగి ఉన్న ద్విచక్రవాహనాన్ని మరో ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని ఇటుకాలపల్లి శివారులోని నర్సింగపురం క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నల్లబెల్లి మండలంలోని మూడుచెక్కలపల్లికి చెందిన నవీన్‌కుమార్, యాకూబ్‌తో పాటు మరొకరు కలిసి నర్సంపేటకు ద్విచక్రవాహనంపై వస్తున్నారు. అయితే నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి శివారు నర్సింగాపురం క్రాస్‌రోడ్డు వద్దకు రాగానే మలవిసర్జన కోసం ద్విచక్రవాహనాన్ని ఎలాంటి ఇండికేటర్స్ వేయకుండా రోడ్డుపక్కనే ఆపి ద్విచక్రవాహనంపై నవీన్‌కుమార్, యాకూబ్‌లు కూర్చున్నారు. నల్లబెల్లి నుంచి నర్సంపేట వైపు వస్తున్న నితీష్ రాత్రివేళల్లో ద్విచక్రవాహనం కనపడకపోవడంతో వచ్చి ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్రగాయాల్యాయి. నర్సంపేట ఆస్పత్రికి తరలించారు.

మోతాదుకు మించి యూరియా వాడొద్దు

నెక్కొండ: మొక్కజొన్న పంటకు రైతులు మోతాదుకు మించి యూరియా వాడుతున్నారని దీంతో పంట నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఎగిడి నాగరాజు అన్నారు. ఏఓ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రస్తుత యాసంగి మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం 10,825 ఎకరాలని ఆయన తెలిపారు. ఇందుకోసం 2,435 మెట్రిక్ టన్నులు (54,125 బస్తాలు) అవసరం ఉంటుదన్నారు. ఇప్పటి వరకు 1700 మెట్రిక్ టన్నులు (37,822 బస్తాలు) రైతులకు అందించామన్నారు. కానీ ఎకరం మొక్కజొన్న పంటకు 4 నుంచి 5 బస్తాల యూరియా మాత్రమే వినియోగించాలన్నారు. కానీ ప్రస్తుతం రైతులు ఎకరాకు 10 నుంచి 15 బస్తాల యూరియా వాడుతున్నారని ఆయన తెలిపారు. దీంతో యూరియా కొరతకు కారణమని, ఎక్కువ యూరియా వాడకంతో పంటలో కత్తెర పురుగు ఆశించి తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

- ఏసీపీ కిరణ్ కుమార్



స్వాధీనం చేసుకున్న మద్యంను చూపుతున్న ఏసీపీ కిరణ్ కుమార్

ఖానాపురం : శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని మంగళవారిపేటలో కార్డన్‌సెర్చ్ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాలుగు బెల్ట్‌షాపులను సీజ్ చేసి రూ.8500 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 21 వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో జరిమానా విధించి వదిలేశారు. అలాగే రూ.3 వేల విలువ చేసే పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటు 5 లీటర్ల గుడుంబా, 150 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సోషల్‌మీడియా వినియోగంపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీఐలు రమణమూర్తి, సాయిరమణ, ఎస్సై రఘుపతి, గోవర్ధన్, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ



గీసుకొండ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి



నల్లబెల్లి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ నర్సింహమూర్తి

గీసుకొండ : మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల వివరాలతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్–2025ను వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జి ల్లా, మండల నాయకులు కొమురారెడ్డి, కొమురారెడ్డి, అంజన్‌రావు, రాజు, రవీందర్, వెంకటేశ్వర్లు, రుద్రప్రసాద్, నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: పీఆర్‌టీయూ తెలంగాణ క్యాలెండర్లను పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షురాలు కొలిపాక సంగీతతో కలిసి ఎంపీడీఓ నర్సింహమూర్తి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు దస్రు, ప్రధాన కార్యదర్శి శోభరాణి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రమేష దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పాల్గొన్నారు.

జనావాసాల్లోని శ్మశానవాటికను తొలగించాలి



ఏసీపీ నర్సయ్యకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

వర్ధన్నపేట : జనావాసాల మధ్య ఉన్న చర్చి ఆవరణలో ఉన్న శ్మశానవాటికను తొలగించాలని ఇక్కడ మృతదేహాలను పూడ్చి పెడుతుంటే కాలనీవాసులకు, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, మైస సురేశ్ అన్నారు. బుధవారం ఈ విషయంపై వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, మునిసిపల్ కమిషనర్ సుధీర్‌కుమార్‌కు వినతి పత్రాలను కాలనీవాసులతో కలిసి అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో చర్చి ఫాదర్‌కు ఈ విషయం తెలపడంతో మరోసారి ఇక్కడ మృత దేహాలను పూడ్చబోమని చెప్పారన్నారు. తిరిగి బుధవారం మృతదేహాన్ని తీసుకొచ్చి పూడ్చడంతో విద్యార్థులు, కాలనీవాసులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారన్నారు. దీంతో తామంతా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు ఎస్‌కె జాకీర్, ఎస్‌కె సుబాని, యాకయ్య, గోవర్ధన్, నరేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రాజేంద్రప్రసాద్, స్వరూప, శ్రీనివాసరెడ్డి, రవీందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, ఎం యాకయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత లేకనే అభివృద్ధికి దూరం

- మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు దేవేందర్



నినాదాలు చేస్తున్న ముదిరాజ్ నాయకులు

ఖానాపురం : ముదిరాజ్‌లు ఐక్యంగా లేకపోవడంతోనే అభివృద్ధికి దూరంగా ఉంటున్నారని మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని బుధరావుపేటలో పల్లెపల్లెకు మెపా పయనం కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్నట్లు తెలిపారు. విద్య,ఉద్యోగ సాధికారిక కోసం మెపాలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్‌లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ధర్నాలు నిర్వహించాలని హెచ్చరించారు.సంఘం బాధ్యులు యాకన్న, రాములు, అజయ్, నర్సయ్య, కొంరయ్య, గోపాల్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

దాడులను పునరావృతం చేస్తే ప్రతిఘటిస్తాం



రాయపర్తి : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

రాయపర్తి : బీజేపీ కార్యాలయాలపై కాంగ్రెస్ శ్రేణులు దాడులను పునరావృతం చేస్తే తాము ప్రతిఘటిస్తామని బీజేపీ రాష్ట్ర నాయకుడు కర్ర శ్రీనివా స్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మంచాల సుమన్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ రాష్ట్ర కార్యాయాలపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని నిరసిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క బీజేపీ, బీజేవైఎం కార్యకర్త ఒక నిప్పు కణంతో సమానమై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు ఒక్కరు కూడా రోడ్డుమీద తిరగని దుస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను దాడులను దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్తూ ఎండగడుతామన్నారు. కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి, జిల్లా నాయకులు, గడ్డం నరేందర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెంద్యాల గణేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు వాసు, మేరుగు శ్రీను, బీజేవైఎం మండలం కార్యదర్శి జక్కుల సందీప్, బీజేవైఎం నాయకులు చిర్ర నాగరాజు భాస్కర్ అనిల్, రాకేష్ తదిరులు పాల్గొన్నారు.

బీజేపీ దాడిని ఖండిస్తున్నాం

చెన్నారావుపేట : కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు, గాంధీ భవన్‌పై బీజేపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని యువజన కాంగ్రెస్ మండల నాయకుడు మహ్మద్ ఆసీఫ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైందవ సంస్కృతి గొప్పలు మాట్లాడే బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ రమేశ్ బిధురి కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీపై అనుచిత వ్యా ఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలను స్త్రీలపై గౌరవం ఉన్న ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. ప్రియాంక గాంధీకి వెంటనే క్షమాపణ చెప్పకపోతే నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.